# ఆకలవాన



ఇక్కడే ఉన్నాయి. వీ నక్కడకొచ్చి, ఆ కూయదింటూ ఉండవ వాకిరి చేతూ ఉండలేను.

"ఇట్లా గంటున్నానని నన్ను కోప్పడొద్దు, నా కొరకు మీరు ఎవరైనా వత్తే నేను దొరికేది లేదు. ఎవ్వరూ రావద్దు. అమ్మకు నా దండాలు చెప్పు. పెద్దన్న రాములుకు నా దండములు చెప్పు.

"నీ కొమారుడు, లక్ష్మయ్య"

పండ్లు పటపట కొరికిండు రాములు. కండ్లు ఎర్రగా మొక్క జొన్న కంకికిమల్లే అయినాయి. కింది నుంచి మీది దాకా వూగిపోయిండు.

"ఈ దొంగ గాడిదికి ఇంత పొగరా. నేను పొలం దున్నుతూ, ఆడికి బాగా, కడుపునిండా బెట్టుతూ, మిషిను పని నేర్పిత్తే ఇట్లా పోతడా ! ఆడికొరకు ఎవ్వరూ రావద్దనీ రాసిండు చచ్చు ఎదవ. ఆడికన్న ఈనం ఇక్కడెవడున్నాడనుకుంటాండో ? నాన్నా! వీ బోత. మక్కెలిరగ దన్ని ఈడ్చుకొత్తా."

లచ్మి నర్సయ్య మవునంగా కండ్లు దుడుసు కున్నడు. ఏమీ అనలేక పోయ్యిండు. గొంతు కాడేదో అడ్డంవచ్చి, ఒక్క మాటా బయటికి రాలేదు.

"చిన్నోడు బుద్ధిమంతు డయిండు. మిషిను కొట్టత్తాంది. నాల్గు పైసలు దెత్తే చిల్లరకు సరి పోతయి, అనుకోని ఇంత సంబర పడ్డడు ! కానీ ఎవరితోని జెప్పకుండ అట్లా ఎందుకు బోయినడు! ఆటు ఎంత సందడి జేసి పోయిండో ఆడికేం ఎరుక. మూడు రోజులా వచ్చి నీళ్లు ముట్టిండా తను." చిరాకు లేసింది ఆయనకు. ఆ తరువాత యిరక్తి గూడా కలిగింది.

"నాన్నా ! ఎవన్నని యేమి లాభం. ఇది కలికాలం. తండ్రి అంటేందో కొడుక్కు దెలవదు. అన్నం టేందో తమ్ముడికి దెలవదు. తెలిసింది కొడు కులు, బిడ్డలు అంటేందో తల్లి దండ్రులకే. ప్చ్ ! ఏదో పుట్టినం. నాల్గు దినాలు ఎట్లో బతికి పోతేపోయింది ఆడు నా కొడుకనీ, ఇది నా పెండ్లామనీ చెప్పుకొని బాపుకునే దేముంది. ఆడి సందాన ఆడు బతకనీ. ఇక్కడుండే దానీ కన్నా, అక్కడుంటేనే నాకు ఎంతో బువ్వ దొరుకుతాంది అంటాండు వాడు. అంత సౌక్యం ఆడికి కలుగంగ

# ఆశలవాన

మనం బోతే ఆడి నోట్లో మన్ను కొట్టినట్టు అవు తాది. బతకనీ. అసలే వాడు పోక పోనుండె. పోయి నోడు ఈ రోజుల్లో మల్లా వచ్చేవోడికింద లెక్క ! ఇది అందరికీ అలవాటయి పోయింది. తమ రోజుల్లో ఇట్లా బొయ్యే వాల్లమేన. నాన్న ఒక్క గీటు గీత్తే, దాన్ని దాటే వాండ్లమేన. అందుకే ఇట్లా నశనం అయిపోతాండ్లు. ధర్మంగా నడిచింది గాబట్టే, ఆ కాలం వానలు బడినయా, పంటలు బండినయి. ఇప్పుడెక్కడివి. అదీలేదు, యిదీ లేదు."

నిడువు నిట్టూర్చిండు లచ్మినర్సయ్య.

రావ లచ్మమ్మకు దుఃఖం ఆగలేదు. ఏడుత్తోంది. "కన్న కొడుకు ఎక్కడో, దేశాన ఏ మూలకో, ఏకాకి వోలిగే, ఎవ్వడూ దిక్కులేనట్టుగా, పిచ్చో డిగె బతుకుతాండు. బువ్వ సరిగ్గా దొరుకుతాందో లేదో ! ఆడట్లా అంటాండు గానీ, ఆడి తిండి తనకు దెలువదా. కంచం నిండా తినే వాడికి ఆళ్లేం బెడతారు. అసలే పట్నం వోల్ల తిండి ఏ కొద్దిగానో. ఆళ్లు దినేంతే ఈడికి బెడతరు. అది ఈడికేం సరిపోతది ! అన్నం అనీ మురిసి పోతుండాడేమో !" అనుకున్నది. ఎంతైనా కన్న కడుపు. పోయి యేం నుక పడ్తాండో అనుకుంటే ఏడుపు ఆగలేదు.

"ఏవిటి నాన్నా ! నేనన్నది నువ్వింటానవా, లేదా ? ఆడ్ని మక్కె లిరగదన్ని తీసుకొత్తే. ఎదవ గాడిద. పోయింది పోక ఉత్తరం గూడా రాసిండు ఆడి మొకానికి." భగ్గుమన్నడు రాములు.

"వూరుకోరా ! ఆడ్నేమంటాన్నవూ." రావ లచ్మమ్మ అన్నది.

"రాములూ ! పోయి నీ పనీ జూసుకో. ఎడ్లకు మేతేసి, నీళ్లు బెట్టు. మనం బతకకున్నా ఆడైనా బతక నివ్వాలి. ఫో ! ఇం అడ్నే పేడ ఉంటే, దాన్ని గూడా దీసెయ్యి."

రాములుకు కోపం ఆగలేదు. ఆడ్ని తిట్టకుండా తననే అంటున్నారు. బుసలు గొట్టుకుంటూ, కోరలు దీసేసిన పాములాగె జూసిండు. ఆడ్ని దీసుకవత్తానంటే వద్దంటాండ్లు ? పొయ్యి ఎడ్లకు మేతెయ్యమంటాండ్లు ? తన మాటలకు ఇలువే లేదా !— అగ్గి బుగ్గయినాడు.

"రాములూ ? నీ మనసు దెలుసురా నాకు. వాడే రాసిండో నువ్వే చదువుతివి. నన్ను ఎతుక్కుంటూ రావద్దనీ ఆడేరాసె. అయితే ఆడు అంత మనల్ని దీసేసినప్పుడు, మన మీద గౌరవమే మాపనప్పుడు మనం ఎల్లి ఆన్ని బతిమాలాల్రా ? అందుకే అన్ననా మాట. ఆడిసందాన ఆడు బతకనీ. ఇంత మాత్రానికే అలా అగ్గై పోతున్నావేంరా ?" బుజ్జగించినట్టుగా మాట్లాడిండు లచ్మినర్సయ్య.

కూసంత సల్లబడ్డడు రాములు. తన మాటలకు నాయిన కాస్త విలువిచ్చిండు, అన్న వూహ ఎంతో సల్ల బరిచింది. నెమ్మదిగా అక్కడ్నుండి కదిలెల్లి, తన పనిలో నిమగ్నుడైండు.

* * *


పొలం వేపె ల్లిండు లచ్మినర్సయ్య.

పచ్చగా కలకల్లాడుతూ ఉండవల్సింది ఎర్ర బడింది రాగోలిగె. మొలుసుడు బాగానే మొలిసింది చక్కగా. ఆ పెద్దవానే మోసపుచ్చింది. మృగశిర సొచ్చగానే బాగా కురిసింది వాన. ఈ యాడాది పంటలు బాగా పండుతాయి రోయి ! అనుకొని రైతులందరూ సంబరపడ్డరు. నాగల్ని గట్టి చకా చకా దున్ని పారేసిండ్లు. ఉత్సాహంతో పని మరింత తొందరగ జరిగిపోయింది. ఇత్తనాలు చల్లిండ్రు. మొలిచినయి. అప్పటి వరకూ తుంపర తుంపరగ పడ్తానే ఉన్నది. కాబట్టి ధైర్యంగానే అన్నీ పనులూ జేసిండ్లు. బయటికొచ్చిన మొలకల్ని జూత్తుండే, తమ యెదల్లో గూడా ఆశలు మొలకెత్తినయి. ఆ సంతోషానికి మేరలేదు, గట్లేలేవు.

"అబ్బ ! ఏం యెండ. ఎండ కాలంలోని ఎండ లకు మల్లే కొట్టుతానయి. ఒళ్లు మాడిపోతాంది." అనుకున్నాడు లచ్మినర్సయ్య సూర్యుని కడ్డంగానే చెయ్యెత్తి పెట్టుకొని పైకి జూత్తూ.

మొలకెత్తిన ఆశల అల్లాగే ఉండి పోయినయ్. పచ్చగా ఉన్నవన్నీ రాగి రంగు దాల్చుతున్నయ్. ఒక్క మబ్బు తునక లేదు ఆకాశం మీద. అంతటా తెల్లగ, నీలంగ ఉన్నది. నలుపన్నదే లేదు. ఆ ఎండ లకు రైతుల యెదలన్నీ భగ్గున మండి మాడి పోయి నయ్. అలేకాశులై పోయిండ్లు. ఒక్కో మొలక వంగిపోతున్న కొద్దీ మెలికలు దిరిగి పోజొచ్చిండ్లు. పొలాల్లో నిలబడి, ఆకాశంకేసి ఆశగా, దీనంగా సూడ జొచ్చిండ్లు. నుదుటి మీద నుండి కారిన చెమటకు బట్టలు తడిసి పోయినయ్. తడిసిపొయ్యిన బట్టల్నుండి ఒకో చుక్క బడుతూ, పొలంలో బడి మాయమై పోతున్నయి. ఆ పది సుక్కలు అంత పొలానికెట్లా సరిపోతున్నయ్.

లేచిండు లచ్మినర్సయ్య. గట్లు వెంబడే నడువ సాగిండు. పోతూ బుజాన ఉన్న పంచె దీసుకుని నెత్తి నేసుకున్నడు. వేసుకునేటప్పుడు నెత్తిన జుత్తుకు చెయ్యిదాకంగనే చుర్రుమన్నది. అట్లాగే పోతూ చెరువు గట్టు ఎక్కిండు. కట్ట మీది నుండి నడుచుగుంటూ, ఎల్లి నో ఈత చెట్టు నీడ సెయ్యి మీద బడంగనే సల్లగా దోచింది. అక్కడనే కూకు న్నడు. ముందు చెరువు కనిపిత్తోంది. నీళ్లన్నీ సూరీని దగ్గరికెల్లి పోతున్నయి. ఆ సూరీని గ్గూడా



కై తులంటే కోపమేనా ! చెరువులోని నీళ్లన్నీ పీల్చుకుంటాడు అవురావురుమంటూ. అన్నీ పీల్చుకుంటే అందువిని మిగిలి పోయి, అడుగున బురద ఉన్నది. ఆ బురదలోని తడిని గూడ నాకేందుకు యత్నం చేయ సాగిండు. మనుషులంటే ఇంత గుర్రా ఆయనికి ! ఇంత దప్పికైతుందా ? దప్పిక తీర్చుకొని బతుకుదా మనుకుంటాడు. ఇట్లా నీళ్లు లేక అందరూ చచ్చిపోతే, తను బతికి ఏరికి ఎలుగెత్తా నను కుంటాండు!

"ఛ ! బుద్ధిలేని దేవత !" తిట్టుకున్నాడు లచ్చినర్సయ్య.

తనొచ్చినప్పుడు చెరువు అడుగున బురద బురదగా ఉన్నది. నీళ్లు అక్కడక్కడ గుంటల్లో ఉన్నది. కాని, అచ్చి కూసుండగనే, ఒక్క సుక్క గూడా కనిపిత్తా లేదు. బురదలోని తడి గూడా ఆరిపోయింది. సూత్తాండగనే గట్టిపడింది. ఆ తరువాత బీటలు బారుతున్నది ! ఏమిటీ మాయ! ఇట్లా అవుతే పంట ఎట్లా బతుకుతుంది ! ఒక్కొక్కరికి ఆరుగురి సొప్పున పోరగాండ్లుంటే, ఇట్లా పంటలు పండకుంటే ఎట్లా స రి పో త ది ! అంబలిలేక తామే చచ్చిపోతున్నారాయె. ఇంక పట్నంలో ఉన్న వాండ్లు ఎట్లా బతుకుతారు ?

ఆలోచనలతో బుర్ర విరిగి పోయింది లచ్చినర్సయ్యకు.

ఏందో ! ఈ బుద్ధిలేని గాడిద ఆలోచనలకు ఎట్లా సరిపోతది విషయం. ఎక్కడి కందుతది. పెరుగు పోసుకుని, ముద్దలు జేసుకొని మింగి బతకలేదా. ఈత గుజ్జు, తాటి గుజ్జు తిని బతకలేదా అల్లందరూ సచ్చే పోయిండ్లా. ఇప్పుడూగంతే ? బతికేవోళ్లు ఎట్లైన బతుకుతరు అవునుండాలే గాని !

వేదాంత ధోరణిలోనికి దిగిపోయిండు లచ్చినర్సయ్య. ఎంత ఆలోచించుకున్నా, తలతవాలం తెగినట్లే, మత్తడి బడిన నీటికి వళ్లే, వూటనీటికి వళ్లే ఎంతకూ తెగడం లేదు. ఏందో ఈ ఆలోచనలు. ఏం తెడుతయి, బుర్ర బద్దలు గొట్టుకోడమే తప్ప.

భారంగా నిట్టూర్చిండు. ఆకలి సుర్రుమనంగనే పానం బావురుమంది. బుర్ర ఇంటివేపు మళ్లింది. లేచి పంచె దులుపుకొని, నెత్తి మీదేసుకుని, ఇంటి వేపు నడక సాగించిండు.


* * *

"మాకలై పోయినయయ్యా ?" ఇంటికి రాంగనే అన్నది రావలచ్చమ్మ. ఉసూరు మన్నడు లచ్చినర్సయ్య. నా స్వంత పిచ్చిగూడా లేచినట్లైంది ఏం జేయాల్నో దోత్తా లేదు.


"అయితే వన్నం జేయమన్నవే." తలగొట్టుకొన్నాడు, లోపల మెద ముడుచక పోతాంటే.

"అట్లాగంటావేమయ్యా, పోరడు మొత్తుకుంటాడు. సుబ్బమ్మ నడిగి సోలెడు బదులు దెచ్చిన ఇయ్యాల సరిపోతది. మరి రేపెట్ల !"

ఇయ్యాల మీదనే నమ్మకం సచ్చిపోతాందే? రేపటి సంగతి సూత్తాంది పిచ్చిది ! అంత ఇచారం లోనూ నవ్వుకున్నాడు. ఇది మామూలు సంగతే, మాకలు లేవడనవూ, తాను మొగ్గలోని కాపేవు మొత్తుకోడవూ జరుగుతున్నయే. ఇయ్యాల అది




తన చిన్నపిల్లవాడిని గురించి ఆమె ఎంతో గర్విస్తుంది. అతడు రూపములోను, చదువులోను—ఎంతో చక్కగా వుంటాడు. అతని బట్టలు ప్రతిరోజు ఎంతో తెల్లగా—టినోపాల్ వల్ల వుంటాయి.



ఆఖరున కడిగేటప్పుడు, కొద్ది టినోపాల్ వేస్తే, షర్టులు, ట్రౌజర్లు, చీరలు, ఫ్రాకులు, దుప్పట్లు — మీ అన్ని తెల్లటి బట్టలకు ఎంతో అద్భుతమైనవ్యత్యాసం కలుగుతుంది. అయితే, దాని ఖరీదుఎంతఅవుతుంది? బట్టకుఒకనయాపైసకూడా అవదు! అందమైన తెల్లటి బట్టలకొరకు ప్రతిరోజు టినోపాల్నే వాడండి! ప్రతిచోట అందమైన బట్టలను ధరించువారు టినోపాల్నే వాడతారు. టినోపాల్ ఆధునిక సైంటిఫిక్ పద్ధతి ప్రకారము తెల్లదనము నిచ్చును...ఇది ముఖ్యముగా మీ బట్టలకు అత్యధికమైన తెలుపుదనము నిచ్చును మరియు టెరిలిన్, సిల్కు, వూల్ తదితర బట్టలకు ఏ విధమైన హాని కలుగజేయదు.

టినోపాల్, జె.ఆర్.గైగీ ఎస్.ఎ. బాసెల్, స్విట్జర్లెండ్‌వారి రిజిస్టర్డ్ చేయబడిన ట్రేడ్ మార్కు.

సుహృద్ గైగీ లిమిటెడ్, పి. ఒ. బాక్సు 965, బొంబాయి-1. బి. ఆర్.

Shilpi SGT-49 TEL.

కొత్తరి గాక పీడం చేత, అంతగా బాధ పడలేదు. తనకూ ఆకలి మంట పేగుల్ని మాడుతోంది. కడుపు నకనకలాడుతాంది.

"ఇంతుందా అంబలి" అన్నాడు ఎండి పోయిన కడుపును చేత్తోనే తడుముకుంటూ.

"ఇంకేం కర్మ! పొత్తడు సూకల అంబలున్నది. కానీ అది ఇందరికి ఎట్లా సరిపోతది. నల్గురు పోర గాండ్లకూ, నీకూ, నాకూ సరిపోతదా ?" విసురుగా గొణుక్కున్నది.

లచ్చినర్సయ్యకి కోపమూ, దుఃఖమూ కల్గినవి. ఆవేశం వచ్చింది. గబగబా ఇంట్లో కెళ్లింది. చెక్క పెట్టె మీద మూత దీసి, నాలుగైదు డబ్బాలు బయటికి దీసిండు. ఒక్కొక్క దాంట్లోకి సూత్తే యేమీ గనిపించలేదు. చేయి ఇంకా లోనికి పోనిచ్చిండు. అట్లాగే అటూ ఇటూ వెదికితే ఓ మాసిన గుడ్డపేగు పైకి దీసి ముడి విప్పిండు. రూపాయిబిళ్ల తెల్లగా కండ్లల్ల మెరిసింది. ముఖం చాటంతయింది.

"ఇగో! ఈ రూపాయి బిళ్ల దొరికింది ఎటు కింగ! దీంతోనే సరిపెట్టు రొండ్రోజులు."

"రొండ్రోజులు ఎట్ల సరిపెట్టేదయ్యా ? సంపాదనమాటే లేదనుకుంటానవు ? నూకలేమన్నా ఒగ్గిన ఉన్నాయనుకుంటానివా ?"

"అబ్బ! నీతోటి నేను లేగలేనే. మరి నేను సచ్చేదా. నా రగత మంతా పిండుకు పోతున్నదా! ఇగ నేనేం జేయాల్నో చెప్పు." కసురుకున్నాడు లచ్చినర్సయ్య.

ముసిముసిగా రావలచ్చమ్మ అక్కడ్నుండి వెళ్లింది.

ఆ రోజు రాత్రి అట్లాగ ముగిసింది.

* * *

"ఏందే, ఈ నిత్తెగండంలో నే బతకలేనే. వానా బడుతలేదు, ఆకలా సత్తలేదు. ఇంట్ల కాసులా లేవు ఇగ ఎట్ల బతుకుతామే!" వాపోయిండు లచ్చినర్సయ్య.

"ఏం జేద్దామయ్యా! పోరగాండ్ల ఆకలి మాన్ప లేక సత్తున్నా. పొద్దట్నుంచి ముద్ద నోట్లె బెట్ట లేదు. పురి బెట్టుకొని సావాల్ననిపిస్తోంది."

ఉన్నట్లుండి లచ్చినర్సయ్య కండ్లు మెరిసినయ్. ముఖం విప్పారింది.

"ఏమే, ఇటురా" అని పిలిచిండు మెల్లగ.

రావలచ్చమ్మ కేదో కొత్తగా అనిపించింది. ఇంతెంతగా లేక పోతే ఆడు ఇట్లా గింతున్నాడేమో అనుకున్నది. "ఏందో" నీ కుతూహలంగా దగ్గరి కెళ్లింది"

"నువ్వేమీ వినలేదా ?" అనుమానంగా చూసిండు.

"ఏం వినుకొంటానయ్యా? చెప్పితే గదా వినేది !"

"ఇగో! మొన్న నేను బస్తీ కెళ్లిన్నా. అక్కడ పోరగాండ్లు ఎక్కువై బాధపడుతాండ్లని పెద్ద మాల్లు ఏదో అన్నరట !. . . ."

రావలచ్చమ్మ మరింతెంగా, కుతూహలంగా చూసింది. పోరగాండ్లు ఎక్కువైన బుట్టినోళ్లకు ఏమన్నా ఇత్తారో ?

"ఏంవన్నరట ?"

## ఆశలవాన

"పెండ్లాం మొగుల్లకు ఏదో సూదిత్తారట. ఇచ్చినంక కొన్ని పైసలు గూడా ఇత్తరట. పైసలు ఏం వనుకున్ననే, రూపాయిలు ?"

"అబ్బ! ఎంత సల్లని కబురు చెప్పినవయ్యా! నేను నమ్ముత ననుకున్నవా ? ఆల్లే సూదిచ్చి పైసలు గూడా ఇత్తరట! మొన్న పిల్లోడి జొరం వత్తే, సూదిచ్చి రొండు రూపాయిలు దీసుకొన్నరు. నన్నంత తెలివిమాలిన దాన్ననుకోకయ్యా!" ఫక్కున నవ్వింది.

"అట్లగాదే. ఆ సూదిత్తే పిల్లలు బుట్టరట.

---

అమెరికాలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా జరుగుతున్న రోజులవి. లింకన్ ప్రత్యర్థి ఒక సభలో అతన్ని గురించి ఇలా అన్నాడు, "లింకన్ బార్ (సారా దుకాణం)లో ఎప్పుడూ ఉంటుండేవాడు - మేము ఎప్పుడూ వెళ్లినా సారా అందించేవాడు" అని.

ఆ విషయం లింకన్‌కు తెలిసి, ఇలా అన్నాడు. "నిజమే. నా ప్రత్యర్థిని నేను పనిచేసే బార్‌కు (సారా దుకాణానికి) హమేషా? సాయంత్రం తమాషాగా వచ్చి సారా త్రాగి పోతుండేవాడు... ఇప్పుడు నేను ఆ బార్ (సారా దుకాణం)ను వదిలేసి, ఈ బార్ (లా)లో పనిచేస్తున్నాను. అతడేమో ఇంకా అక్కడికే (సారా దుకాణానికి) ఇప్పటికీ వెడుతున్నాడు."

ప్రకాశం (అవంతపూర్)

---

జనం ఎక్కువైతే, బువ్వ దొరుకుత లేదని ఇట్ల జేత్తాండ్లట ?"

రావలచ్చమ్మ ఆశ్చర్యం నుంచి తేరుకున్నాక, కోపంతో బుస్సున లేసింది, తాసుపాముమాదిరి పైకొచ్చి.

"ఏమయ్యా! నీ ఉద్దేశమేంటి ? ఆ జెవడో పనికిమాలినోడు పిల్లగాండ్లు బుట్టకుంట సూదిత్తా నంటే, మస్తు దీసుకుందామనుకున్నావా ?"

"అట్లగాదే. నేనేం జెప్పింది ఇంటావవా ? లేదా ? అయిదుగురయిండ్లు! ఆ సూది తీసుకుంటే, రూకలొత్తయి, సుకంగా బతుకొచ్చు." నూరిత్తా అన్నాడు.

పడగ ముందుకు గొట్టబోయింది తాసుపాము.

"ఇంగ సాల్లేవయ్యా! నా చెప్పేత్తావు" ఉన్నదాంతో ఆల్లా, మనమూ తిందాం. లేకపోతే సత్తాం. ఓ పాడు బుద్దులన్ని ఎట్ల బుట్టినయి నీకు! మల్లా ఆ పొంటి మాటంటే నే వినేదిలేదు."

నోళ్లు ఎల్లబెట్టి సూత్తున్న కొడుకుల్ని ఒళ్లోకి తీసుకున్నది. లచ్చినర్సయ్య కిక్కురు మన్లేదు. మూసినోరు మూసినట్లే ఉన్నది. రూపాయిలు దొరుకుతయ్యా, ఈ బాదా దప్పుద్దను కుంటే, దాన్ని మొదట్లోనే తెగేసింది దొంగసన్నాసి. కాస్త కోపం గూడా వచ్చింది ఆయనకు.

"మరేం తిందా మనుకుంటాన్నవు. రేపటికి ఎట్లాగో ఆ రూపాయి బిళ్ల సరిపోతది. మా అను కుంటే ఎల్లుండికి. ఇంగ ఆవతెల్లుండి ఏం దింటావో చెప్పు. చెప్పవేమే !"

ఏమనాల్నో దోసక అయోమయంగా చూసింది రావలచ్చమ్మ.

"నా మాటని వక్రార్థం జేసుకోయే. పుట్టినోళ్లు పరిపోరా. ఇంకెందుకు చెప్పు. బస్తీ. . . ."

తారాజువ్వలా లేసింది. "ఊరుకుంటున్నకొద్ది ఇంకా ఎక్కువంటాన్నవా. నువ్ బస్తీపో. ఆ సూదేదో తీసుకో. కాని, నన్ను ఇట్లా ఈ కొంపలో నడివీకి తోసేసి ఎల్లిపో" ఆ తరువాత బావురుమన్నది రావలచ్చమ్మ. 'వాడేం అదురుట్టం దేవుడా! ఈసకే వన్న పిచ్చి బట్టిందా దేవుడా ?" అని రాగంతో యేడవ సాగింది. లచ్చినర్సయ్యకు చిర్రెత్తి పోయింది. తన వర్థం జేసుకోలేదు. ఇట్లాగేడుత్తాంది. కోపం గొంతుక దాకా వచ్చింది. చంటి పిల్లగాడు గూడా రాగ మందుకున్నాడు.

లేగిసి గంతులేసిండు కోపంతో.

"ఇంగ వూరుకుంటవా, లేదా ? నేనేం బోను లేవే. అబ్బ! వూరుకోయే. పీతోడు. తీసుకుంటే ఇద్దరూ దీసుకోవాల్నట. నే నొక్కన్ని ఎట్లా దీసు కుంటానే. నువ్వైతే వద్దంటానవు." అని సముదాయించ సాగిండు. కాస్త నెమ్మది పడింది. ముక్కు చీదింది.

* * *

"ఏమే? మన పెద్దోడు గండ్ల బడకలేడు. ఎక్కడికెళ్లిండే." పొలానికెళ్లి వచ్చిన లచ్చినర్సయ్య ఇంట్లోకి సూత్తా అన్నడు.

"నిజంవేనయ్యా! పొలంలో కెళ్లిండనుకున్నా. అక్కడ లేడా ?" అయోమయంగా అన్నది రావలచ్చమ్మ.

"లేకపోతే నే గాదె అడుగుతాన. రాములు దోస్తు గూడా అడిగిండు, వాడు లేడని. అంటే ఆడి దోస్తు దగ్గర గూడా లేడా! ఇంట్లో ఉన్నాడనుకుంటే ఇక్కడ గూడా లేడా ?" ఆందోళనగ అన్నడు.

"మొన్న బువ్వ దిన్నంక సూసిన మావు. మల్లా గనిపించనే లేదు. నిన్న కండ్ల బడకుంటే పొలంలోనే ఉన్నాడనుకున్నా. ఇయ్యాల నువ్విట్లా అంటానవు. ఏమైందయ్యా ఆడికి. ఎక్కడికెళ్లిండు." రావలచ్చమ్మ కండ్లల్ల సుడిగుండాలు దిగుతున్నాయి.

"అమ్మవని బోలె ఈసుగూడా ఎల్లిండా ?"

"అయ్యో దేవుడో ? ఈసు గూడా ఎల్లిండా ?" ఏడువసాగింది.

"మొన్న అడెల్లిపోతే ఎన్ని కూకలేసిండు? ఈడికేం తెగలడ్డదే? ఇదేం రోగాలమే. రెక్కలొచ్చి

యని గూళ్ళు వేచ్చలోలిగె ఎగిరిపోతున్నారేవే?"

రావలచ్చమ్మ రోగం ఎక్కువైంది. రాముల్ని దలుసుకొని ఏడుత్తాంటే వల్లురూ పోగయిండ్లు. వాండ్ల నమువాయిత్తాంటే ఆమె రోగం ఇంకా ఎక్కువైతాంది. వచ్చినోళ్లని కావలించుకోని ఒకటే ఏడుపు.

లచ్చిమనర్సయ్యకి గూడా ఇంచుమించు అట్లాగే గున్నది. చిన్నోడు చేతికందినోడు బొయ్యిండంటే దుఃఖమే వచ్చింది. వాడున్నంతసేపూ, కష్టపడి పని జేత్తే, మిషినిగుట్టితే కాసిన్ని పైసలొచ్చేయి. కూర నారకు ఇబ్బంది ఉండేది గాదు. ఆడు ఎల్లిపోతే జటికి కొరతే వచ్చింది. అయిన పెద్దోడుండబట్టి సర్దుక పొయ్యింది. తాను పలాని కెల్లితే, ఆడూ వచ్చేవాడు. ఇంటికాడున్నప్పుడు టేషనుకెల్లేవోళ్లకు సామాన్లు మోసుకెల్లితే, పావులో, బేడో వచ్చేది. ఇగ వాడూ బొయ్యిండు. తనకుడి చెయ్యి ఇరిగింది. రొండు చేతులూ ఇరిగి పోయినయ్.

తల బట్టుకోని బాధపడుతున్నాడు. ఆ వూర్లో ఉన్నయే ఇరవై ఇండ్లు. ఆ ఇరవై ఇండ్లోల్లూ వచ్చిండ్లు. ఇగ ఎక్కడికి పోతడు. అట్లా అనుకుంటాంటే పెద్దోడు దోసుక వచ్చిండు.

"ఏందిరా సోమిగా ! మావో డేడిరా ?" అనడిగిండు ఆదుర్దగా. వాడు బిత్తర పోయిండు.

"నేనందుకే వచ్చానయ్యా ! సిర్రగానే ఆడు కుందామంటే ఓరూ లేరని, మీవోడి దగ్గరికొచ్చిన"

ఉన్న ఆశా ఎగిరి పోయింది. బాధపడుతున్నడు లచ్చిమనర్సయ్య. ఎంతైనా తాను మొగోడు. అందరిలోండ్ల ముంగట యేడిత్తే బాగుండదనుకున్నడు. పెండ్లాం దగ్గరికెళ్లి, "అగో, ఎందుకేడుత్తవ్వా ఆడెక్కడికి బొయ్యిండో ఎట్లా తెలుత్తది. నువ్వూరుకో. నేను బస్తీ కెల్లుతా. అక్కడ గాలిత్తే దొరికితే దొరికిండు. లేకుండే ఆడుగూడా రొండోడి తోనండే. రెక్కలొచ్చిన పచ్చులను ఎంతని ఆపుతాం." దారిగా కారుతాన కన్నీటిని ఆపుకుంటూ అన్నడు.

"ఏంవోనయ్యా ? నాకు కూసంత గూడా లేదు ఆశ. చిన్నోడు సుక పడుతున్నాడంటే ఈడికి కోప మొచ్చిందనుకున్నావా ? ఇప్పుడు తెలుత్తాంది నాకు. ఆడి సుకానికి ఈడు ఈర్ష్య పడ్డడు. ఆడక్కడ సుకంగా బతుకుతాంటే, తానిక్కడ ఈ జొన్న కూడు దింటూ ఉండ ననుకున్నాడు. ఆడు గూడా అక్కడికే పొయ్యిండయ్యా !" ఎక్కిళ్ల మధ్యన అన్నది.

వచ్చిన ఆడోళ్లు ఒక్కొక్కరూ ఎల్లిపోయిండ్లు.

లచ్చిమనర్సయ్యకు దుఃఖం ఆగుతాలేదు. ఇటు పెండ్లాం అన్న మాటయి నిజమే ననిపిత్తాంది. లేకుంటే బుద్ధిమంతుడనుకున్నాడు ఈడికి కూడా ఇదేం కర్మ ! నవ్వా ! యేదవమాలోకం. కన్నందుకు ఫలితం గూడలేదు. భూమ్మీద పడ్డప్పట్నుంచి కంటికి రెప్పలా నూసుకుంటూ, తాను దినకున్నా, ఆండ్లకు బెడుతాండే కొవ్వెక్కుతది. రెక్కలొచ్చి రాంగనే చేతుల్ని, కాళ్లు గట్టి పడంగనే పారిపోతరు యేదవలు. చేతులు, గాళ్లు, గట్టిపడితే బుద్ధి గట్టి పడద్దా వూరుగాని వూర్లో ఎట్లా బతుకుతరు. బజార్లపొంట కుక్కోలిగె దిరుగుతూ, పడేసింది తీసుకుంటూ నంటడా? చిన్నోడికంటో సిషిను గుట్టద్ది. ఈడికేం వత్తది పసన్లు. ఆడి దగ్గరి కెల్లితే ఆడు నోరుత్తడా? ఆడికే సరిగ్గా కూడు దొరుకుటలేదు. ఈడికేం బెడ్తడూ. ఈడిగతేం గావాల. బజార్ల పొంట, చినిగిన బట్టలో తిరిగితే ఎవర్లో ఇంత బాదేత్తే. . .

నుదురు గొట్టుకున్నడు లచ్చిమనర్సయ్య. తల్లి దండ్రి ఉండంగనే ఆడికి అడుక్కుతినవల్సి వస్తుందా. తాముండే లేనట్టేనా ?

అసలు ఆడికదేం కర్మ ! కండలు బెంచినోడు. కూలి సేస్సైనా బతికే రకం. టేషనుకెల్లే తోండ్ల సామాన్లు మోత్తే, డబ్బులిత్తే, మారాజాలా దింటడు.

కన్న కొడుకు దీనత్వాన్ని సయించలేక పోయిండు. అందుకే ఇట్లా బోయింది ఆలోచన.


అట్లాగే యేడుత్తూ, ఆలోచిత్తూ ఉండగానే పొద్దు గడిచి పోయింది. పడమర ఎర్ర బడుతోంది. జాము రాత్రివేళ రైలు మోత ఇన్పించింది ఎక్కడో దూరాన.

"నాన్నా ?" అంటూ నవ్వుకుంటూ, పరుగెత్తుకుంటూ వచ్చిండు పెద్దోడు లచ్చిమనర్సయ్య ఉలిక్కిపడి కొడుకును నూసిండు. ఆశ్చర్యంతో ఉక్కిరి బిక్కిరి అయిండు. తన పాడు ఆలోచనల్ని అట్లా బోయినందుకు తిట్టుకుంటాంటే, కండ్లల్ల నుండి నీళ్లు బయిటికి వచ్చినయ్.

"నాన్నా ? నేను మీకు జెప్పకుండా, అటే మందమర్రి కెల్లిన. అక్కడ బొగ్గు బాయిలు దవ్వుతాండ్లు నాయినా. అక్కడ నన్ను పనికి దీసుకున్నారు. నెలకు ఎనభై రూపాయిలిత్తరట ! తమ్ముణ్ణి గూడా తీసుకుంటానన్నారు. అన్ని పట్నం యెల్లి నువ్వు దిక్కురా. నేం అక్కడ పన్జేత్తాం, ఇక్కడ నువ్వు నువ పిలాన్ని సూత్తాండు." సంతోషంగా చెప్తుంటూ, వూపిరి గూడా సరిగ్గా పీల్చలేక పోతాండు రాములు.

లచ్చిమనర్సయ్య కండ్లల్ల నుంచి వాలుగైదు సుక్కలు భూమ్మీద బడినయ్.

అదేవేళ ఆకాశం ఉరుములు మెరుపులతో దద్దరిల్లుతూ దీవిస్తుంది! ★



'మీరు లావు తగ్గడానికి యీ మాత్రల్ను మింగనక్కర్లేదు! ఈ సీసాలో వున్న మాత్రలన్నీ రోజూ మూడుపూటలా యిలా కింద పారబోసి... ఒక్కొక్కటే యిలా మళ్లీ లెఖ్ఖ పెడుతూ సీసా కెత్తాలి! అంతే!!'